# రెండు మార్గాలు

**(కొండమీద ప్రసంగం, 2)**

## చదవుటకు నియమించినవి #9

V. రెండవ పస్కానుండి మూడవ దాని వరకు (కొనసాగింది).
  F. కొండమీద ప్రసంగం (కొనసాగింది).
    6. పరలోక ధనము భూసంబంధమైన చింతల తారతమ్యం (మత్తయి 6:19–34).
    7. తీర్పు తీర్చుటను గూర్చిన ఉపదేశం (మత్తయి 7:1–6; లూకా 6:37–42).
    8. ప్రార్థనపై ఉపదేశం (మత్తయి 7:7–11).
    9. సువర్ణ సూత్రం (మత్తయి 7:12; లూకా 6:31).
    10. రెండు మార్గాలు - అబద్ధ ప్రవక్తలు (మత్తయి 7:13–23; లూకా 6:43–45).
    11. ముగింపు, వర్తింపు (యిద్దరు కట్టువారు) (మత్తయి 7:24–29; లూకా 6:46–49).

## పరిచయం

జాన్ స్కాట్ యిలా వ్రాశాడు:

> యేసు బోధలో కొండమీద ప్రసంగం బాగుగా ఎరుగబడిన భాగమై ఉండవచ్చు, అది బహు తక్కువగా అర్థం చేసికోబడినట్టును, బహుత క్కువగా విధేయత చూపబడినట్టు వాదింప వీలుంటుంది, ఆయన పలికిన దానంతటిలో అది ఆయన మానిఫెస్టో అయ్యుంటుంది, ఎందుకంటే తన్ను వెంబడించువారు ఏమైయుండాలో, వారు ఏమి చేయాలో దానికి అది ఆయన సొంత వర్ణనయైయుంది.[1]

“ఆచరణయోగ్యమైన ఆధునిక క్రైస్తవ జీవితానికి, కొండమీద ప్రసంగాన్ని తిరిగి కనుగొనడమే అవశ్యకమని” ఇ స్టాన్లీ జోన్స్ అన్నాడు.[2] మత్తయి 5–7ను “క్రైస్తవ రాజ్యాంగ చట్టమని” హార్వే స్కాట్ అన్నాడు.[3]

కొండమీద ప్రసంగం మీద మనం వంద పుస్తకాలు రాసినా, దాని ఉపదేశాన్ని పూర్తి చేయలేం. పఠనంలో మనం చేయగలిగిదంతా అందులోని విషయాలను క్లుప్తంగా చూడడం. “నేను మితో చెప్పునదేమనగా” అనే క్రీస్తు జీవితంలోని పఠనంలో, కొండమీద ప్రసంగంలోని తొలి సగభాగాన్ని సర్వేచేసాం; ఈ పాఠం మిగిలిన భాగాన్ని సర్వే చేస్తుంది.

ఈ ప్రసంగం తారతమ్యాలతో నిండియుంటుంది. మొదటి సగం యూదులు ఏమి

బోధించారో, ప్రభువైన యేసు యేమి బోధిస్తున్నారో, తారతమ్యంతో కూడినదైయుంది. రెండవ భాగంలో మనిషి కోరుకోగల రెండు మార్గాల తారతమ్యం సూచింపబడింది. క్రీస్తు ప్రభువు తన శ్రోతలను యిలా కోరుతున్నాడు: “ఇరుకు[4] ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు: జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునైయున్నది, దాని కనుగొనువారు కొందరే.” (మత్తయి 7:13, 14). మనం పయనించగల రెండు మార్గాల ఉదాహరణలతో మత్తయి 6:19–7:27 నిండి ఉంది. మనం కోరుకోవలసిన వాటితో ఈ లేఖన భాగం మనలను సవాలు చేస్తుంది: జీవితానికి నడిపించు మార్గము ... లేదా నాశనమునకు.

## భూమి లేక పరలోకం

## (మత్తయి 6:19-24)

ఇప్పుడే ప్రస్తావించిన తారతమ్యాలతో ఈ పఠనంలోని మొదటి భాగము నిండి ఉంది. మత్తయి 6:19–21లో, భూమి మీద ధనాన్ని కూర్చుకొనడానికినీ, పరలోకమందు కూర్చుకొనడానికినీ గల తారతమ్యం చూపించబడింది. 22, 23 వచనాలు వెలుగుతో నింపబడడానికిని, చీకటితో నిండి ఉండడానికిని గల వ్యత్యాసం చూపుతాయి. 24వ వచనం సాధ్యమయ్యే యిద్దరు యజమానులను గూర్చి తెలిపింది: దేవుడు లేక ధనము. ఈ తారతమ్యాలన్నీ ఒకే చర్చనీయాంశానికి సంబంధించినవి: మన మనస్సును భూమివైపుకు మళ్లించామా, లేక పరలోకమందు కేంద్రీకరించామా?

### ధనము (19–21 వచనాలు)[5]

భూమిమీద ధనము కూర్చుకోవద్దనియు, పరలోకమందు ధనం కూర్చుకోమనియు ప్రభువు తన శిష్యులకు ఉపదేశించారు.[6] భూ సంబంధమైన ధన నిధులు గతించిపోతాయి,[7] పరలోక సంబంధమైన ధనం మాత్రమే స్థిరంగా నిలిచియుంటుంది (19, 20 వచనాలు).

రాబోవు కాలానికి తగినంత ఉంచుకోవద్దని ప్రభువు నిషేధించలేదు. కాని ధనార్జనయే గమ్యంగా పెట్టుకొనడాన్ని ఆయన ఖండించాడు. ఆయన ప్రాథమిక అక్కర అంతా మనిషి యొక్క ప్రాధాన్యతలకు సంబంధించినది: “నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయమును ఉండును” (21 వ.).

### కన్నులు (22, 23 వచనాలు)[8]

ఆనాటి జనులకు అర్థమయ్యే సాదృశ్యంలో ప్రాధాన్యతల ప్రాముఖ్యతను క్రీస్తు యిలా ఉదహరించారు: కన్ను ఒకని హృదయపు దృష్టికి బదులుగా నిలుస్తుంది. పాత నిబంధనలో యిలా ఉంది: “దయా దృష్టిగలవాడు (అక్షరార్థంగా, “మంచి కన్నులు గలవాడు”[9]) తన ఆహారములో కొంత దరిద్రునికిచ్చును” (సామెతలు 22:9ఎ). “చెడు

దృష్టిగలవాడు ఆస్తి సంపాదింప ఆతురపడును” (సామెతలు 28:22ఎ).[10] దేహమునకు కన్ను ఎట్టిదో, ఆత్మకు హృదయం అట్టిదే.[11] ఆలాటి ప్రయోగాన్ని నేడు మనం చేయము. కాని జీవితాన్ని గూర్చి “ఆలోచించేటప్పుడు” మనం ఆలాటి దానినే ఉపయోగిస్తాం.

క్రీస్తు ప్రభువు ఉదాహరణ బహు సామాన్యమైనది: ఒక మనిషికి భౌతికమైన నేత్రాలు మంచిగా ఉంటే, అవి “వెలుగుతో నిండి” ఉంటాయి. ఒక వ్యక్తి గుడ్డివాడై ఉంటే, అతడు “అంధకారంతో” నింపబడతాడు. అలాగే, ఒకని హృదయం మంచిదైయుంటే, (సందర్భంలో పరలోకమందు కేంద్రీకృతమైయుంటే); అతడు ఆత్మసంబంధమైన వెలుగుతో నిండి ఉంటాడు; కాని అతని హృదయము చెడ్డదైయుంటే, (అంటే, ఈ లోకంలో మునిగి తేలుతుంటే), అతడు ఆత్మసంబంధమైన అంధకారంతో నిండి ఉంటాడు.

**యజమానులు (24 వ.)**[12]

మన జీవితాలకు ఏవి ఎక్కువ ముఖ్యమైనవో మనలో ప్రతి ఒక్కరు ముందుగానే తీర్మానించుకొనవలసి ఉంటాం: మనం దేవుని సేవించవచ్చు, లేదా మనం ఈ లోకానికి దాసులమైయుండవచ్చు – కాని ఈ రెండింటిని మనం చేయలేం. దేవునికిని సిరికిని మధ్య మనం ఎవరినో ఒకరిని కోరుకోవలసియుంటుంది. “mammon” అని KJV వాడింది భౌతిక ఆస్తులకు కల్దీయులు ఉపయోగించే పదం.[13]

## విచారము లేక విశ్వాసము

## (మత్తయి 6:25-34)

ప్రసంగమంతటిలో – తరువాత భాగము (సార్వత్రికంగా అవసరమైనది) ప్రయోగ యోగ్యమైనది. అది విచారమనే పాపానికి సంబంధించినది. నీవు ఎప్పుడైనా విచారించితే నీ తల ఆడించు. నీ తల ఆడించకుండ ఉంటే నేను చాలా ఆశ్చర్యపడతాను. వ్యక్తిగతమైన పాపాల జాబితాలో విచారమనేది ప్రధానంగా ఉంటుంది.

మత్తయి 6:25–34 గత వచనంతో దగ్గర సంబంధం కలిగి ఉంది. నీవు పరలోకముపై దృష్టి నిలిపియున్నట్టయితే, విచారించనవసరం లేదు. నీ దృష్టి భూసంబంధ మైన వాటిమీద నిలిపినట్టయితే, విచారించవలసి ఉంటుంది. ఈ లేఖన భాగాన్ని జాన్ ఫ్రాంక్‌లిన్ కార్టర్ యిలా సంక్షిప్తం చేశాడు:

1. అనవసరం, ఎందుకంటే … ఆకాశపక్షులకు ఆహారమును, అడవి పువ్వులకు వస్త్రములను దేవుడు ధరింపజేయుచున్నందున, తన సేవకుల అవసరతలను ఆయన తప్పక తీర్చుతాడు (26, 28–30 వచనాలు).

2. ఉపయోగం లేనిది, ఎందుకంటె చింతించడంవలన మనం ఏమీ కలుపుకోలేం … మన ఎత్తుకు, అవసరమైన లాభాలను అది పుట్టించలేదు (27వ.).

3. యుక్తముకానిది, ఎందుకంటె క్రైస్తవునికి జీవితం అహారముకంటెను … దేహము

కంటెను, అలంకరణకంటెను మిన్నయైయుంది. పైగా, వీటిని గూర్చి ఆలోచించుటవలన ... ఆన్యునికి సమానమైన తరగతిలో క్రైస్తవుడు తన్నుతాను పెట్టుకొంటున్నాడు (వచనాలు 25, 32).[14]

చింతను జయించే రహస్యాన్ని క్రీస్తు ప్రభువు చింత స్వభావాన్ని కనుగొనడంలో ఉన్నట్టు సూచించారు: "అల్పవిశ్వాసమే" దీనికి కారణం (30బి వ.). చింతను జయించడానికి సూత్రం విశ్వాసం: మన అవసరతలు ఎరిగిన దేవుని యందు నమ్మిక ఉంచడం (32 వ.), "ఆయన రాజ్యాన్ని నీతిని మొదట"[15] వెదకితే మన అవసరతలన్నీ ఆయన తీర్చుతాడు (33 వ.). దేవుడు దేవుడై ఉన్నందున, ఆయనకు తెలుసు; ఆయన మన తండ్రియై ఉన్నందున, ఆయన మనలను గూర్చి లక్ష్యముంచుతాడు.[16]

రానున్న దినాలను గూర్చి అక్కర కలిగియుండడానికి వ్యతిరేకముగా ప్రభువు యిలా ఉపదేశించ లేదు. న్యాయసమ్మతమైన అక్కరకును, కేవలం అవివేకపు ఆలోచనలో శక్తిని పోగొట్టుకొంటూ, వ్యర్థమైన వాటికి ప్రయాసపడడానికిని వ్యాత్యాసముంది. ముందుగా సంకల్పాన్ని ఏర్పరచుకొనడానికి వ్యతిరేకంగా ప్రభువు మాట్లాడలేదు.[17] గృహనిర్వాహకత్వపు సూత్రం[18] రేపటికొరకు సిద్ధపడేలా మనకు ఉద్దేశం కలిగిస్తుంది. అయితే, అది మనం చేసిన తరువాత, దేవుని చేతికి సంగతులను అప్పగించి - మనం చింతించడం మానుకోవాలి.

## తీర్పు లేక వివేచన
## (మత్తయి 7:1-6; లూకా 6:37-42)

తమ శిష్యుల స్వభావాన్ని భౌతిక ఆస్తులనుండి, ఇతరులపట్ల ఉండవలసిన స్వభావానికి మరల్చాడు. తీర్పుతీర్చే తత్వాన్ని మత్తయి 7:1–5లో ఆయన ఖండించారు.[19] ఏ విధమైన తీర్పుకూడా చేయకూడదన్నట్టు ఈ లేఖన భాగాన్ని కొందరు భావిస్తారు. కాని "న్యాయమైన తీర్పులు తీర్చుడి" అని ఆయన చెప్పారు (యోహాను 7:24). తీర్పులు తీర్చే అవసరతను సూచించుతూ మత్తయి 7:6 యిలా అంటుంది: "పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందులముందు వేయకుడి." మనం ఉపదేశించే వారి విషయమై సరియైన తీర్పును ఉపయోగించాలనేది యిందులో యిమిడియుంది. మత్తయి 7:1–6వరకు మొత్తంగా మనం చూచినట్టయితే, సమస్త తీర్పులను క్రీస్తు నిరోధిస్తున్నట్టు కన్పించదు. కఠినమైన కనికరములేని, కటాక్షంలేని స్వభావాన్ని ఆయన ఖండిస్తున్నాడు.

ఈ ప్రసంగంలోని లూకా వర్ణనలో, గుడ్డివారు గుడ్డివారిని నడిపిస్తున్న సంగతిని లూకా ప్రస్తావించాడు (లూకా 6:39).[20] "వారు గ్రుడ్డివారై ఉండి గ్రుడ్డివారికి త్రోవచూపువారు" అని ప్రభువు పరిసయ్యులను గూర్చి మాట్లాడారు (మత్తయి 15:12, 14). క్రీస్తు పరిసయ్యులను, పరిసయ్యుల తత్వంగల ఎవనినైనా గద్దిస్తున్నారు.

## కలత లేక ప్రార్థన

## (మత్తయి 7:7-11)

క్రీస్తు ప్రభువు ప్రసంగాన్ని ముగించకముందు (లోబడాలనే ఉపదేశంతో) తన శ్రోతల యెదుట ఆయన పెట్టిన సవ్వాలులను ఎదుర్కొనుటను బలపరచునట్టు సాధారణమైన రెండు భాగాలను ఆయన చేర్చారు. ఈ లేఖన భాగాల్లో తారతమ్యాలు చెప్పబడలేదు గాని సూచింపబడ్డాయి. మొదటిది (మత్తయి 7:7–11) మానక చేసే ప్రార్థనకున్న శక్తి. చింతను గూర్చిన భాగం వెంట యిది వస్తుంది: రేపటిని గూర్చి శిష్యులు చింతపడకుండా ఉండాలంటే వారు చేయవలసింది ఏమి? వారు ప్రార్థించాలి. మానవ సంబంధాలకు సంబంధించిన రెండు లేఖన భాగాల మధ్య 7నుండి 11 వచనాలు వస్తాయి (7:1–6 మరియు 7:12). ఇతర ప్రజలతో సంబంధాలకు సంబంధించి ప్రార్థన అవసరమని ఈ లేఖన భాగాలు మనకు తెలుపుతున్నాయి.[21] ఈ సమాచారాన్ని సంక్షిప్తం చేసి, "కలత" అనే పదాన్ని నేను ఉపయోగించాను. భవిష్యత్తును గూర్చిగాని, సంబంధాలను గూర్చిగాని మరి ఆత్మసంబంధమైన ఏ సవ్వాలును గూర్చియేగాని, కలత చెందేదానికంటే, విశ్వసించి ప్రార్థించు.

7, 8 వచనాలలో – "అడుగు," "వెదకు," "తట్టు" అనేవి కీలకపదాలు. దీని వెంటవచ్చే పదాలు ప్రార్థన యొక్క అధికమైన తీవ్రతను సూచిస్తున్నాయి. ఆది భాషలో వర్తమాన కాలం ఉపయోగింపబడినందున, కొనసాగించవలసిన అవసరతను అది సూచిస్తుంది. అడుగుతూ ఉండు, వెదకుతూ ఉండు, తట్టుతూ ఉండు. ప్రార్థనయందు నిలకడగా ఉండవలసిన అవసరతను గూర్చి ప్రభువు యిక్కడ నొక్కి పలుకుతున్నారు.[22]

మనం ఎడతెగక ఎందుకు ప్రార్థించాలి? ఏలయనగా మనలను ప్రేమించి మన ప్రార్థనలకు జవాబు ఇవ్వగల దేవుడు మనకు ఉన్నాడు.[23] ఈ విషయాన్ని శరీర సంబంధమైన తండ్రులు తమ పిల్లలకు అనుగ్రహించువాటిని గూర్చి ఉదహరించి చెప్పాడు (9,10 వచనాలు). అలాగే మన పరలోకపు తండ్రి కూడ అనుగ్రహించును (11వ.).[24]

అడగడం అనేది ప్రధాన అంశంగా చెప్పబడింది. "... దేవుని అడుగనందున మీ కేమియు దొరుకదు" అని యాకోబు అంటున్నాడు (యాకోబు 4:2). జీవితం ఏలాటి సవ్వాలును ఎదురుగా నిలిపినా, "అందరికి ధారాళముగా దయచేయు" దేవుని అడగాలి (యాకోబు 1:5).

## తాను లేక యితరులు

## (మత్తయి 7:12; లూకా 6:31)

తరువాత భాగానికి ఒకే ఒక వచనం ఉంది. ఈ భావన ప్రసంగంలోని తరువాత భాగంలో చేర్చవచ్చు. కాని అది ఒంటరిగా సూచింపదగినంత ముఖ్యమైనదై ఉంది. సువర్ణ సూత్రము అని ఈ వచనం పిలువబడుతుంది: "కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి" (మత్తయి 7:12ఎ).[25]

ముందుగా గమనించినట్టే, తారతమ్యం యిక్కడ చెప్పడంకంటె సూచితమైంది. కాని దీన్ని గుర్తించడం సులభమే. ఇతరులతో మనం సంబంధం కలిగి ఉన్నప్పుడు, మనకు కావలసిన దాని విషయంలో తరచుగా అక్కర కలిగియుంటాం: "మన సంబంధాలతో నాకు యిది కావాలి లేక అది కావాలి" అని మనం అంటాం. ఒక బంగారు సూత్రం స్వార్థపరత్వం నుండి మనలను స్వార్థాన్ని మరచిపోయేలా మనలను కదిలిస్తుంది. ఇతరులకు ఏది అవసరమై ఉండునో మొదట దాన్ని గూర్చి ఆలోచన చేయడానికి అది పిలుపునిస్తుంది. "మనుష్యులు మీకేలాగు చేయవలెనని మీరు కోరుదురో ఆలాగు మీరును వారికి చేయుడి" అనే ప్రభువు మాటలలో యిదంతా యిమిడియుంది (లూకా 6:31).

"ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశములై ఉన్నది" (మత్తయి 7:12బి). ధర్మశాస్త్రమును, ప్రవక్తల ఉపదేశమును ఒక ప్రతిపాదన సైజుకు[26] నీవు కుదించదలచు కున్నట్టయితే "ఇతరులు నీకేలాగు చేయాలని నీవు కోరుకుంటావో, ఆలాగే నీవును వారికి చేయుము."

## నాశనము లేక జీవము

## (మత్తయి 7:13, 14)

మత్తయి 7:13లోని మాటలతో ప్రభువు తన ప్రసంగాన్ని చివరికి తెచ్చినట్టున్నారు. ఈ ప్రసంగపు ముగింపులో అబద్ధ ప్రవక్తలను గూర్చి ఆయన తెలిపారు (మత్తయి 7:15-20). అయితే ప్రభువు బోధించిన సూత్రాల ప్రకారం ఆయన శిష్యులు జీవించడంలో వారు అక్కరకలవారై ఉన్నారు. తన ప్రసంగం ఒక శిలాశాసనంగా చెక్కబడి, అభినందన పొందడానికి ఉద్దేశింపబడింది కాదు. తన్ను వెంబడించువారి జీవితాల్లో నుండి అది ప్రకాశించాలని ఆయన కోరుకున్నారు.

13, 14 వచనాల తారతమ్యం విదితమైయుంది. రెండు మార్గాలున్నాయి - రెండే రెండు మార్గాలవి - మనలో ప్రతి ఒక్కరు వాటిలో ఏదోఒక దానిని వెంటాడుతాం. ఇరుకైన మార్గం జీవానికి నడిపిస్తుంది, విశాలమైన మార్గం నాశనానికి నడుపుతుంది.[27] ఇరుకైన మార్గంలో నడవడానికి అవసరమైన త్యాగాన్ని "కొందరు" మాత్రమే చేయ నిష్టపడతారు. విశాల మార్గం సులభమైన మార్గం "అనేకుల" చేత కోరుకోబడే అందరి అభిమాన మార్గం. (రక్షింపబడేవారి కంటె నశించేవారే ఎక్కువ మంది ఉంటారు అని ప్రభువు మాటలు సూచిస్తున్నాయి. ఈ సత్యాన్ని అనేకులు జీర్ణించుకోలేక పోతున్నారు).

ఇరుకు మార్గంలో మనం ఎలా వెళ్లగలం? దాని వెంట వచ్చే వచనంలో ప్రభువు దీనికి జవాబు చెప్పారు: ఆయన మనకు చెప్పిన దానికి లోబడడం వలన (మత్తయి 7:21-27). ఇరుకు మార్గంలో మనం ఎలా నిలిచియుండగలం? ఇరుకు మార్గంలో ఉన్నవారు దాన్ని విడిచిపెట్టడం అసాధ్యమని క్రొత్త నిబంధన బోధించడం లేదు (1 కొరింథీ. 10:12; యాకోబు 5:19, 20లను చూడు). ఇరుకు మార్గంలో పయనించేవారిలో ఒకరికంటె ఎక్కువమంది దాని హద్దులలో ఉండ విసిగి దానిని విడిచి

విశాల మార్గానికి, తేలికైన మార్గానికి వెళ్లినవారున్నారు. ఇరుకు మార్గంలో మనం ఎలా నిలిచియుండగలం? క్రీస్తు ప్రభువు ఆజ్ఞలకు లోబడుటను కొనసాగించడం వలన (మత్తయి 7:24-27ను రివ్యూ చేయి).

ఏ మార్గాన వెళ్లితే మాత్రం వచ్చే తేడా ఏముంది? ఒకటి జీవానికి నడిపిస్తుంది - దేవునితో నిత్యత్వానికి (రోమా 2:7). మరొకటి నాశనానికి నడుపుతుంది- నిత్యనాశనానికి, ప్రభువు సముఖమునుండి తొలిగించబడుతుంది (2 థెస్స. 1:9). సాధారణమైన మాటల్లో చెప్పాలంటే, ఒకటి పరలోకమునకు వెళ్లు రాజ మార్గము; రెండవది నరకమునకు చేరు హీనమైన మార్గం.

## చెడ్డ ఫలము లేక మంచి ఫలము

## (మత్తయి 7:15-20; లూకా 6:43-45)

మనం ఏ మార్గంలో నడుస్తున్నామనే దానిలో ఎంతో[28] వ్యత్యాసముంది. లేదు, నేను దాన్ని మార్పుచేసి చెప్పుతాను. ఏ మార్గాన మనం పయనిస్తున్నామనే దానిలో నిత్యత్వమంత వ్యత్యాసముంది. మానవ జాతి దీన్ని అర్థం చేసికొనడం అపవాదికి యిష్టం ఉండదు. వారు ఏ మార్గంలో ఉన్నా ఫరవాలేదు అన్నట్టు తలంచేలా ప్రజలను వాడు నడిపిస్తాడు. లేకుంటే, విశాల మార్గమే యిరుకు మార్గమైయుండేది. దీన్ని సాధ్యం చేయడానికి అపవాది అబద్ధ బోధకులను ఉపయోగించుకుంటాడు. కొండమీద ప్రసంగంలో తరువాత భాగం అబద్ధ ప్రవక్తలకు వ్యతిరేక హెచ్చరిక.

ప్రవక్త అంటెనే దేవుని కొరకు మాట్లాడేవాడని అర్థం. అబద్ధ ప్రవక్త అనే వాడు దేవుని కొరకు మాట్లాడుతున్నానంటాడేగాని, అతడు అలా చేసేవాడుకాడు. “గొఱ్ఱెచర్మము వేసికొన్న తోడేళ్లని” ప్రభువు వారిని సూచించారు (మత్తయి 7:15). వారు ఏమి కారో ఆలాటివారై యున్నట్టు వారు కన్పించగోరతారు. వారి భక్తిహీనమైన దోషం మీద సత్యమనే పలచని పొరను కప్పినట్టు, వారి దుష్టత్వాన్ని మంచి పనులు అనే గుడ్డతో కప్పుతారు (మత్తయి 7:22, 23).

పరిసయ్యులు శాస్త్రులు అనేవారి బోధనుగూర్చి క్రీస్తు ప్రభువు ప్రత్యేకంగా తన శ్రోతలను హెచ్చరించియుండవచ్చును గాని, దాని ఆరంభం నుండి నేటివరకు అబద్ధ బోధకులు సంఘానికి చీడగానే ఉండిపోయారు (మత్తయి 24:11, 24; అపొ. 20:29, 30; 2 పేతురు 2:1). మనం అబద్ధ ప్రవక్తలను గుర్తించడం అవసరం. అది మనం ఎలా చేయగలం? వారి “ఫలములవలన” మనం వారిని గుర్తుపట్టగలం: వారి ఉపదేశ ఫలం, వారి జీవితాల ఫలం (మత్తయి 7:16-20; రోమా 16:17 చూడు). వారి జీవితాలేమి, వారి ఉపదేశాలు కూడా దేవుని వాక్యముతో పోల్చి చూడవలసి ఉంటుంది (1 యోహాను 4:1; అపొ. 17:11).

ఒక మనుష్యుడు బోధించేదానినుండి అతని హృదయం కొంతవరకు బయలుపరచ బడుతున్న విషయం లూకా వర్ణనలో ఉంది. ఎందుకంటె, “హృదయము నిండియుండు దానిని బట్టి యొకని నోరు మాటలాడును’’ (లూకా 6:45).[29]

“అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి” అని ప్రభువు మొదటిలో పలికిన మాటలు నేడు మనకు సమయానికి సరిపోయిన హెచ్చరికలుగా నిలిచియున్నాయి (మత్తయి 7:15ఎ).

## చెప్పుట లేక చేయుట

## (మత్తయి 7:21-23)

అబద్ధ ప్రవక్తలందరికి తాము అబద్ధ ప్రవక్తలని తెలుసా? విశాల మార్గంలో ఉన్నవారందరికి వారు నాశనమునకు వెళ్లే మార్గంలో ఉన్నట్టు తెలియునా? అలా తెలియకపోవచ్చు. తమ్మును తామే మోసం చేసికొన్న స్థితిలో ఉండడం సాధ్యమేనని మత్తయి 7:21–23లోని ప్రభువు మాటలు తెలియజేస్తున్నాయి:

> ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమున అనేకులు నన్ను చూచి – ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును.

నేను ఈ మాటలు చదివే ప్రతిసారి దుఃఖంతో నింపబడినవాడనైయుంటాను.

“ఆ దినమున” అనేది తీర్పు దినాన్ని సూచిస్తుంది. (అపో. 17:31). ఈ ఉదాహరణలో, ఆక్షేపణ తెలిపేవారు తాము చెప్పుకున్నదంతయు చేసినవారేనా? వారు చెప్పుకునే దాన్ని ప్రభువు కాదనలేదు కాని వారు మంచి కార్యాలు చేసి ఉన్నా, అక్రమాన్ని చేసినవారని ఆయన వారితో అంటాడు. వారు చేసినట్టు చెప్పుకున్న కార్యాలు ముఖ్యమైనవి కావు. అన్నిటికంటెను ముఖ్యంగా, బహు దుఃఖసహితమైన మాటలు – “నేను మిమ్మును ఎన్నడును ఎరుగను” అనేవి 23వ వచనంలో ఉన్నాయి.

బైబిల్లో “ఎరగడం” అనేది “సన్నిహితసంబంధమని” అర్థమిస్తుంది.[30] దైవ మానవుల మధ్యగల సంబంధంతో సహా (1 కొరింథీ. 1:21; గలతీ. 4:9; ఫిలిప్పీ. 3:10). “ప్రభువు తన వారిని ఎరుగును” అని వ్రాశాడు (2 తిమోతి 2:19). “నేను మిమ్మును ఎన్నడును ఎరుగను” అని క్రీస్తు ప్రభువు అన్నప్పుడు, అలా నేరం మోపబడిన వారు రక్షింపబడిన సంబంధం ఎన్నడును లేకుండానే ఉన్నారని ఆయన తెలిపారు. వారు ఆయననుగాని ఆయన బోధనుగాని ఎన్నడే అనుసరించినవారుకారు సరిగదా, వారికి బోధకుడుగాను ప్రభువుగాను వారు ఆయనకు ఎన్నడే లోబరచుకొన్నవారు కారు. వారి మంచి క్రియలు ఏవైయున్నా, అవి క్రీస్తునందు చేయబడినవి కావు (2 కొరింథీ. 5:17; ఎఫెసీ. 2:13; 3:21; రోమా 16:3, 9). గాని అవి క్రీస్తుకు వెలుపల చేసినట్టివే.[31]

యేసుక్రీస్తు మనలను ఎరుగునని మనకెలా తెలియును? కేవలం ముఖస్తుతి చేసినంత మాత్రాన చాలునా? “ప్రభువా, ప్రభువా” అని పిలిచినంత మాత్రాన సరిపోతుందా? లేదు, దేవుని చిత్తం చేయాలని క్రీస్తు చెప్పుతున్నారు. పరిపూర్ణమైన విధేయత

కోరబడుతుందా? లేదు, ఎందుకంటె, ఆలాటిది అసాధ్యం (రోమా 3:23).[32] ప్రభువు మనలను ఎరుగును అనేది మనం తెలిసికొనగోరితే, క్రైస్తవులవ్వడానికి ఆయన ఏమి చెప్పారో దాన్ని మనం చేయాలి (రోమా 6:3-7, 11, 18, 23; గలతీ. 3:26, 27). తరువాత మన సామర్థ్యం మేరకు ఆయనకు లోబడాలి. J.W. మెగార్వే యిలా అన్నాడు: "... శరీరబలహీనతలకు నడుమ సాధ్యమైన మేరకు విధేయత, మన దైనిక పాపాలకు క్షమా షరత్తులను అంగీకరించడంతో దేవుని దయను పొందుతాం"[33]

## వినుట లేక చేయుట

## (మత్తయి 7:24-27; లూకా 6:46-49)

క్రీస్తు మాటలకు లోబడుటలోని అవసరతను గూర్చి కొండమీద ప్రసంగం నొక్కి చెప్పుతుంది. పలువురికి ఎరుకైన యిద్దరు కట్టువారి ఉదాహరణతో ముగిస్తున్నారు: బుద్ధిగలవాడు బండమీద కట్టాడు, బుద్ధిలేనివాడు ఇసుకమీద కట్టాడు. మొదటివాడు, వాక్యమును విని దాని ప్రకారం చేయువాడని, రెండవ వ్యక్తి వాక్యము వినియు ఆ ప్రకారము చేయనివాడని ఆయన పోలిక చూపాడు.

మొదటి వాడు లోతుగా "త్రవ్వి బండమీద తన పునాది"[34] వేసినట్టున్నూ, (లూకా 6:48). రెండవ వ్యక్తి "ఏ విధమైన పునాది లేకయే కట్టనారంభించాడు" (లూకా 6:49). వడ్రంగిగా (మార్కు 6:3 చూడు), క్రీస్తు స్థిరమైన పునాది యొక్క ప్రాముఖ్యతను గ్రహించినవాడు. కట్టడపు పనుల ఆనుభవంలేని వారుకూడా యింటికి పునాది ఉండాలనే అవసరతను అభినందించగలరు. ప్రతి జీవితానికి పునాది అవసరమే.

మన యుగంలో ఉన్న విపత్కర పరిస్థితులలో ఒకటేమంటే, భూసంబంధమైన అభిప్రాయమనే యిసుక మీద అనేక జీవితాలు కట్టబడుతున్నాయి. క్రీస్తు యొక్క, ఆయన వాక్యము యొక్క పునాది జీవితాలకు అవసరమై ఉంది (1 కొరింథీ. 3:11; ఎఫెసీ. 2:20). క్రీస్తు చిత్తాన్ని మనం జరిగించినప్పుడే మనకు స్థిరత ఏర్పడుతుంది.

ఈ లేఖన భాగంలో చేయడానికి వ్యతిరేకంగా చేయకపోవడం అనేది ఉంది. బుద్ధిగలవాడు యిల్లుకట్టెను; బండమీద కట్టెను- బుద్ధిలేనివాడు యిల్లుకట్టెను- ఇసుకమీద కట్టెను అనే పాట పిల్లలు లోక వ్యాప్తంగా పాడుతూ ఉంటారు. నేను ఆ పాటను నడిపించేటప్పుడు యిలా అంటాను:

గనుక నీ జీవితాన్ని ప్రభువు వాక్యం మీద కట్టుకో[35]
నీ జీవితాన్ని ప్రభువు వాక్యం మీద కట్టుకో;
నీ జీవితాన్ని ప్రభువు వాక్యం మీద కట్టుకో;
అప్పుడు ఆశీర్వాదము దిగి వచ్చును.

మనమాయన చిత్తము జరిగించగా ఆశీర్వాదము దిగివచ్చును;
మనమాయన చిత్తము జరిగించగా ఆశీర్వాదము దిగివచ్చును;
మనమాయన చిత్తము జరిగించగా ఆశీర్వాదము దిగివచ్చును;
గనుక ప్రభువు వాక్యముపై నీ జీవితాన్ని కట్టుకో.

లూకా వర్ణనలోని ప్రభువు మాటలు తన శిష్యులుగా ఉండేవారికి సవాలుగా మిగిలిపోయాయి: "నేను చెప్పిన మాట ప్రకారము మీరు చేయక ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచుట ఎందుకు?" (లూకా 6:46).

## ముగింపు
## (మత్తయి 7:28, 29)

"యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఆయన శాస్త్రులవలె కాక అధికారము గలవానివలె వారికి బోధించెను"[36] (మత్తయి 7:28, 29). దాదాపు రెండువేల సంవత్సరాల తరువాత కూడా, కొండమీద ప్రసంగం ఆశ్చర్యంగానే ఉండిపోయింది. దాని చదువు, పరిశీలించు, కాని అన్నిటికి మించి దాన్ని ఆచరించడానికి ప్రయాసపడు.

ఈ ప్రసంగాన్ని ప్రారంభించినప్పుడు, మనం నడువగల రెండు మార్గాలను ప్రభువు వారి ప్రసంగం చెప్పుతుందని సూచించాను (మత్తయి 7:13, 14). వ్యక్తుల మధ్య లోకం అనేక వ్యత్యాసాలను చేస్తుంది: ధనికులు, పేదవారు; అందగాళ్లు, (మామూలువారు,) అందం లేనివారు; నిపుణులు, నిపుణులు కానివారు; జయించినవారు, పరాజితులు అంటూ పోతూనే ఉంటుంది. కడకు, పట్టింపుగల ఒకే వ్యత్యాసమేమంటే: నిత్యజీవానికి నడిపించే యిరుకు మార్గంలో ఉన్నామా లేక నిత్యనాశనానికి నడిపించే విశాల మార్గంలో ఉన్నామా అనేదే (మత్తయి 25:46; యోహాను 3:16; రోమా 2:7, 8; 6:23). మనలో ప్రతి ఒక్కరికి – "నేను నడుస్తున్న మార్గమేది?" అనేది అగ్నివంటి ప్రశ్నయైయుండాలి. నీవు ఏ మార్గంలో పయనిస్తున్నావ్? మనం కోరుకోవలసిన విషయంతో వాక్యం మనలను ఎదుర్కొంటుంది. మన ఎదుట ఉంచబడినవి జీవితానికి లేక నాశనానికి నడిపించేవి ఉన్నాయి. సరియైన తీర్మానాలు చేసికొనడానికి దేవుడు మనలో ప్రతి ఒక్కరికి సహాయము చేయును గాక.

---

సూచనలు

[1]John R. W. Stott, *The Message of the Sermon on the Mount* (Downers Grove, Ill.: InterVarsity Press, 1978), 15. [2]E. Stanley Jones, *The Christ of the Mount* (Nashville: Abingdon Press, 1931), 14. [3]Harvey Scott, *The Sermon on the Mount* (Texarkana, Tex.: The Christian Helper, 1947), 3 కొండమీద ప్రసంగం కొరకు "Narrative Preaching," (ఆంగ్లంలో) ట్రూత్ ఫర్ టుడే (Reb. 1997) : 28. [4]తెలుగులో సమస్యలేకుండ యిరుకు మార్గమున అనే ఉంది. [5]లూకా 12:33, 34 చూడు. [6]1 తిమోతి 6:18, 19 చూడు. [7]మనకు ఉన్నట్టు ఆ రోజుల్లో బ్యాంకులు లేవు. ప్రజలు తమ ధనాన్ని యిండ్లలో లేక భూమిలో పాతిపెట్టుకునేవారు. (యాకోబు 5:2, 3 ప్రకృతి వలన పాడుచేయబడవచ్చు లేదా దొంగలు కన్నము వేసి దొంగిలవచ్చు. [8]లూకా 11:34–36 చూడు. [9]"దయా దృష్టిగలవాడు". [10]ద్వితీయో. 15:9; 28:36; సామెతలు 23:6; మత్తయి 20:15లను చూడు.

[11]Adapted from J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of The Four Gospels* (Cincinnati: Standard Publishing Foundation, n.d.), 256. [12]లూకా 16:13 చూడు. [13]దేవునికి లేక పాపానికి దాసుడు అనేదాని మీద ఉపదేశానికి రోమా 6:16–18. [14]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 110. [15]దేవుని రాజ్యాన్ని ఆయన నీతిని వెదకడం అంటే, ఆయన రాజరికాన్ని గుర్తించి, ఆయనకు లోబడడం – రాజాజ్ఞలకు లోబడినట్టు – మన సొంత కార్యాలకంటె స్వామికార్యాలనే ప్రధానంగా చూడడమనే దానికి దీన్ని వర్తింపజేయవచ్చు – మత్తయి 16:18, 19లో సూచింపబడినట్టుగా – సంఘానికి వర్తింపచేయవచ్చు. [16]Adapted from McGarvey and Pendleton, 259. [17]ఈ మాటలు మాట్లాడుతుండగా క్రీస్తు ప్రభువు తన శిష్యులను రాబోవు దినాలకొరకు సిద్ధపరచుతున్నారు. పాత నిబంధనలో ఈలాటి సిద్ధపాటుకు ఉదాహరణగా సూచింపబడ్డాయి (సామెతలు 30:25). ముందు ఆలోచనకు సామెతలు 21:5; 25:8; 2 కొరింథీ. 8:20, 21లను చూడు. [18]మనచేతిలో దేవుడు ఉంచిన ప్రతిదానికి మనం గృహనిర్వాహకులం: అది ఆస్థియేగాని, సమయమేగాని, మరేదేగాని. గృహనిర్వాహకులుగా మనం నమ్మకస్థులమైయుండాలి (1 కొరింథీ. 4:2). [19]మత్తయి 7:1–6 కొరకై మరికొన్ని వివరాలకు "తీర్పు తీర్చకుడి" మరియు "ఇతరులతో సాగిపోయేదెలా" అనే పాఠాలను చూడు. [20]లూకా 6:39లో ప్రభువు వారితో ఒక ఉపమానం కూడా చెప్పారు. ఉపమానమనేది మన స్టడీలో యిదే మొదటిసారిగా ఉపయోగిస్తున్నాం.

[21]7:7–11 చూడు. [22]లూకా 18:1 చూడు. [23]యాకోబు 5:16బి–18 చూడు [24]దేవుడు మనకు తండ్రి. అయితే భూసంబంధమైన తండ్రులకు పరలోకపు తండ్రికి అనేక విషయాలలో వ్యత్యాసముంటుంది. (హెబ్రీ. 12:4–13). దేవుడు ఎవరిని నరకానికి పంపడని మత్తయి 7:7–11ను కొందరు వ్యాఖ్యానించారు. అట్టిది మత్తయి 25:31–46వంటి లేఖన భాగాలను ఖండిస్తుంది. [25]ఏక్కువ వివరాలకు "ఇతరులతో సాగిపోయేదెలా" అనే పాఠాన్ని చూడు. [26]ఇతరులతో మనం ఎలా మసలుకోవాలి అనేదానికి సంబంధించి, ధర్మశాస్త్రము, ప్రవక్తల వచనాలలో సంక్షిప్త సమాచారమిది. [27]లూకా 13:23, 24 చూడు. [28]యాకోబు 3:6 చూడు. [29]మనం మాట్లాడేది మన హృదయాన్ని బయలుపరచుతుంది, లూకా 6:45. మత్తయి 7:1లో తీర్పు తీర్చకుడి అన్న ప్రభువు బోధకు వ్యతిరేకంగా ఉండేలా లూకా 6:45ను వ్యాఖ్యానించవద్దు. ఇది మన మాటలకే సాధారణమైన వర్తింపు కలిగియుండవచ్చు. [30]ఇందులో వైవివాహ సంబంధం చేర్చబడింది (మత్తయి 1:25; లూకా 1:34ను చూడు).

[31]2 తిమోతి 2:5; 1 కొరింథీ 9:24లను చూడు – సొంత ఉదాహరణలను ఉపయోగించు. [32]తన కృపనుబట్టి దేవునికి స్తోత్రము (రోమా 6:23)! [33]Adapted from McGarvey and Pendleton, 268. [34]కురుచబుద్ధి ఎన్నడే ఎరుగలేనంత లోతు క్రైస్తవ్యానికి ఉంది. [35]తెరువబడిన పుస్తకంవలె చెయ్యి ఎత్తి "మనం దేవుని చిత్తమును చేయాలి" అని అంటాను. [36]"శాస్త్రులవలె కాక" అనే దానిపై వ్యాఖ్యానాన్ని చదువు. [37]శత్రువుల పట్ల ఎలా మసలుకోవాలో అనే ఉపదేశాన్ని లూకా 6:27–36లో ఉంది. మత్తయి 5:43–48చూడు. ఉపదేశంలో సువర్ణ సూత్రాన్ని లూకా చేర్చాడు (లూకా 6:31).